ఆంధ్రజ్యోతి

మా అక్షరం- మీ ఆయుధం


Date: 29th October 2017



హోటల్ నోవాటెల్‌లో జరిగిన సదస్సుకు హాజరైన విద్యార్థులు... పక్కన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

# డేటా అనలిటిక్స్‌కు ప్రాధాన్యమివ్వాలి

**ఐఐఎం డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్**

**సదస్సుకు పెద్దసంఖ్యలో హాజరైన విద్యార్థులు**

**విశాఖపట్నం, అక్టోబరు 28 (ఆంధ్రజ్యోతి):** డేటా అనలిటిక్స్‌కు విద్యార్థులు అధిక ప్రాధాన్యతనిచ్చి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఐఐఎం డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. శనివారం హోటల్ నోవాటెల్‌లో ఐఐఎం ఆధ్వర్యంలో నిర్వహించిన వాణిజ్య సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బిజినెస్ విలువలను, అవకాశాలను గుర్తించుకుని అందుకు అనుగుణంగా డేటాకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ప్రధానంగా ఈ వాణిజ్య సదస్సు విద్యార్థులకు, ప్రముఖ కంపెనీలకు చెందిన వాణిజ్యవేత్తలకు మధ్య నాలెడ్జ్ షేరింగ్‌కు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులలో ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందించుకునేందుకు ఈ సదస్సు ఉపకరిస్తుందన్నారు. సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా జాయింట్ డైరెక్టర్ దూబే మాట్లాడుతూ విశాఖలో డాటా అనలిటిక్స్‌కు సంబంధించిన పలు కంపెనీలు రానున్న రోజుల్లో ఏర్పాటు కానున్నాయన్నారు. విశాఖ వైపు అనేక కంపెనీలు చూస్తున్నాయని, రానున్న రోజుల్లో గొప్ప భవిష్యత్తు ఉంటుందన్నారు.

డెలాయిట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ శ్రీరామ్ దాస్ మాట్లాడుతూ ఆదాయం, సంబం ధాలు, పేరు ఆధారంగానే కంపెనీల బిజినెస్ ఆధారపడి ఉంటుందన్నారు. వ్యాపారంలో మనం తయారుచేసేది కొనుగోలుదారుడికి అవసరమా? అనే విషయాన్ని ముందుగానే గుర్తించాలన్నారు. ఏ వ్యాపారంలోనైనా ఐదు రకాల కొనుగోలుదారులుంటారని, వారికి అనుగుణంగానే వ్యాపారాన్ని సాగించాల్సి ఉంటుందన్నారు. జాన్సన్ అండ్ జాన్సన్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ఇండియా మేక్ ఎక్సలెన్స్ లీడర్ షర్మిష్టా బిశ్వాస్ మాట్లాడుతూ డేటా అనలటిక్స్‌లో బిజినెస్ డిస్ట్రబ్ కాకుండా మానుప్యాక్చరింగ్ ఆపరేషన్స్‌లో డేటా అనాలసిస్‌ను వినియోగించుకోవాలన్నారు. ఆదిత్యా బిర్లా గ్రూప్ హెడ్ కస్టమర్ అనలిక్స్ ఉత్కర్ష్ బి.సోమయా మాట్లాడుతూ ఏ వ్యాపారంలోనైనా కస్టమర్ల గురించి తెలుసుకునేందుకు సరైన డేటా కలెక్షన్ ఉండాలని, అప్పుడు వారి అవసరాలను తెలుసుకుని ఉత్పత్తులను చేసే అవకాశముంటుందన్నారు. ఎర్నెస్ట్ అండ్ యంగ్ వైస్ ప్రెసిడెంట్ అన్సుమన్ ఘోష్ మాట్లాడుతూ హెల్త్ కేర్ సిస్టమ్‌లో గొప్ప మార్పులు రానున్నాయని, భవిష్యత్తులో రాబోయే వ్యాధుల గురించి కూడా తెలుసుకునేందుకు అవకాశం ఉందన్నారు. గ్లోబల్ అనలిటిక్స్ సెంటర్ హెడ్ మెహుల్ బగాడియా మాట్లాడుతూ బ్యాంకింగ్‌లో కూడా అనలిటిక్స్‌కు అధిక ప్రాధాన్యముందని, వినియోగదారుడి వివరాలు తెలుసుకోవడం ద్వారా ఇచ్చిన రుణా లను చెల్లిస్తారో, లేదో తెలుసుకోవచ్చునన్నారు. ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్ అసోసియేట్ డైరెక్టర్ హిమాద్రి గంగూలీ మాట్లాడుతూ వ్యాపారంలో స్మార్ట్ మ్యాన్‌ఫ్యాక్చ రింగ్‌కు ఇప్పుడిప్పుడే ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. ఈ సందర్భంగా ప్యానెల్ డిస్కషన్‌లో మొత్తం డేటా అనలిటిక్స్, ఎటువంటి డేటా తీసుకోవాలి, డేటా సేకరణలో ఎదురయ్యే ఇబ్బందులు వంటి వాటిపై చర్చించారు. సదస్సులో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.